A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 175 శుక్రవారం 26 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

## భారతదేశానికి ప్రజాస్వామ్యం తల్లి లాంటిది

**భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్మ్.**

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ జనవరి 25: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 75వ గణతంత్ర వేడుకల సందర్భంగా జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లి అని కొనియాడారు.భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ వ్యవస్థ పాశ్చాత్య ప్రజాస్వామ్య భావన కంటే చాలా పురాతనమైనది. అందుకే భారతదేశాన్ని "ప్రజాస్వామ్యానికి తల్లి" అని పిలువడానికి కారణం అని ఆమె అన్నారు. భారతదేశం ప్రస్తుతం అమృత్‌కాత్ ప్రారంభ దశలో ఉందని, భారతదేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే సువర్ణావకాశం దేశ ప్రజలకు ఉందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఇది పరివర్తన సమయమని, మన లక్ష్యాలను సాధించడంలో ప్రతీ పౌరుడి సహకారం చాలా కీలమని చెప్పారు. పాకిస్తానీలను చంపింది ఇండియన్ ఏజెంట్లే.. భారత్‌పై పాక్ సంచలన ఆరోపణలు.రాష్ట్రపతి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ గురించి రాష్ట్రపతి మాట్లాడారు. అమృతకాలం అపూర్వమైన సాంకేతిక మార్పుల కాలం అవుతుందని, సాంకేతిక పురోగతి మన దైనందిక జీవితంలో భాగమవుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో ఆందోళన కలిగించే అనేక రంగాలు ఉన్నాయని, కానీ ఉత్తేజకరమైన అవకాశాలు కూడా ఉన్నాయని చెప్పారు. ముఖ్యంగా యువత కోసం అవకాశాలు ఎదురుచూస్తున్నాయని అన్నారు.

వీటితో పాటు జీ20 సమావేశాలు, అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం, మహిళా సాధికారత గురించి మాట్లాడారు. అయోధ్య రామ మందిర వేడుకను భారతదేశం మొత్తం చూసిందని, మన నాగరికత వారసత్వాతన్ని తిరిగి కనుగొనడంలో ఇది మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.

చారిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ ఆమోదించిందని, దేశం లింగ సమానత్వ ఆదర్శం వైపు మరింతగా పురోగమించిందని ముర్ము అన్నారు. నారీ శక్తివందన్ అధినియం మహిళా సాధికాతరకు విప్లవాత్మక సాధనంగా మారుతుందని చెప్పారు.

ఇటీవల సంవత్సరాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మన జీడీపీ వృద్ధి అత్యధికంగా ఉందని, ఈ పనితీరు 2024లో అంతకుమించి కొనసాగతుందని అన్నారు. మూన్ మిషన్, సోలార్ ఎక్స్‌ప్లోరర్ ఆదిత్య ఎల్1, ఎక్స్‌పోశాట్ అనే డీప్ స్పేస్ ప్రోబ్ ఎక్స్-రే



పోలారిమీటర్ శాటిలైట్, తయారీ మ్యాన్-మిషన్ గగన్‌యాన్, ఇతర సాంకేతిక మైలురాళ్ల ద్వారా అంతరిక్షంలో భారతదేశం యొక్క అన్వేషణను రాష్ట్రపతి ప్రశంసించారు.జీ 20 సమ్మిట్ గ్లోబల్ సౌత్ వాయిస్‌గా భారతదేశం మారిందని అన్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో మన క్రీడాకారులు మెరుగైన ప్రదర్శన కనబరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన విద్యావిధానం డిజిటల్ విభజనను తగ్గించడానికి శక్తినిస్తుందని అన్నారు

## భారత్ జైత్రయాత్ర..

**- వరుసగా రెండో విజయం.**

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ జనవరి 25:



దక్షణాఫ్రికా వేదికగా జరుగుతోన్న అండర్ 19 ప్రపంచ కప్‌లో భారత యువ జట్టు వరుస విజయాలతో దూసుకుపోతోంది. తొలి పోరులో బంగ్లాను చిత్తుచేసిన టీమిండియా..రెండో మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై భారీ విజయం సాధించింది. గురువారం(జనవరి 25) బ్లూమ్‌ఫోంటైన్ వేదికగా ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు ఏకంగా 201 పరుగుల తేడాతో విజయం సాధించింది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 301 పరుగుల భారీ స్కోర్ చేసింది. సర్ఫరాజ్ ఖాన్ తమ్ముడు ముషీర్ ఖాన్(118బీ 106 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సలు) సెంచరీతో కదం తొక్కగా.. కెప్టెన్ ఉదయ్ సహారన్(75బీ 84 బంతుల్లో 5 ఫోర్లు) పరుగులతో పర్వాలేదనిపించాడు. ఐరిష్ బౌలర్లలో ఆలివర్ రిలే 3 వికెట్లు పడగొట్టగా.. జాన్ మెక్నాలీ 2 వికెట్లు తీసుకున్నారు.అనంతరం 302 పరుగుల భారీ చేధనకు దిగిన ఐర్లాండ్ ఏ దశలోనూ విజయం దిశగా సాగలేదు. 29.4 ఓవర్లలో సరిగ్గా వంద పరుగుల దగ్గర ఆలౌట్ అయ్యింది. బౌలర్ డానియల్ ఫార్కిన్ చేసిన 27 పరుగులే అత్యధికం. భారత యువ పేసర్ నమన్ తివారి 4 వికెట్లతో చెలరేగగా, స్పిన్నర్ సౌమీ పాండే 3 వికెట్లు పడగొట్టాడు.

భారత యువ జట్టు తమ తదుపరి మ్యాచ్‌లో యూనైటెడ్ స్టేట్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ ఈనెల 28న ఆదివారం జరగనుంది.

## వైయస్ ఫ్యామిలీని చీల్చింది

# జగనే..

**షర్మిల సంచలన వ్యాఖ్యలు.**

ఆంధ్ర ప్రగతి కాకినాడ జనవరి 25: కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రాన్ని, తన కుటుంబాన్ని చీల్చింది అని జగన్ అన్న పెద్ద పెద్ద మాటలు మాట్లాడారని ఎద్దేవా చేశారు. వైయస్సార్ కుటుంబం చీలింది అంటే చేతులారా చేసుకున్నది జగన్ ఆన్న గారే అంటూ చెప్పుకొచ్చారు. దీనికి సాక్ష్యం దేవుడు, దీనికి సాక్ష్యం నా తల్లి వైఎస్సార్ భార్య విజయమ్మ అని వివరించారు. యావత్ కుటుంబం దీనికి సాక్ష్యంగా ఉన్నరని తెలిపారు.

జగన్ మోహన్ రెడ్డి పార్టీ ఇబ్బందిలో ఉన్నప్పుడు తాను నిలబడ్డానని చెప్పుకొచ్చారు. 18 మంది రాజీనామాలు చేసి జగన్ వైపు నిలబడితే అధికారంలోకి వచ్చాక మంత్రులను చేస్తా అన్నారని గుర్తు చేశారు. ఇవాళ వారిలో ఎంతమంది మంత్రులు ఉన్నారో చెప్పాలన్నారు. వాళ్ళు రాజీనామాలు చేస్తే అమ్మ,నేను వాళ్ళ కోసం తిరిగామని వివరించారు. వాళ్ళ గెలుపు కోసం పాటు పడ్డామన్నారు. వాళ్ళను గెలిపించామని గుర్తు చేశారు.

వైసీపీ కష్టాల్లో ఉందని తనను పాదయాత్ర చేయమంటే అరక్షణం ఆలోచించకుండా ముందుకు దూకానన్నారు. నా ఇంటిని, పిల్లలకు పక్కన పెట్టి ఎండనక, వాననక రోడ్ల మీదనే ఉన్నానని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తర్వాత సమైక్య యాత్ర కోసం అడిగితే ప్రజల బాగు కోసమే కాదా అని ఆ యాత్ర కూడా చేశానని వివరించారు.

తెలంగాణలో కూడా ఓదార్పు యాత్ర చేశానని తెలిపారు షర్మిల. ఎప్పుడు అడిగితే అప్పుడు మాట కూడా మాట్లాడకుండా అండగా నిలబడ్డానని గుర్తు చేశారు. ఎందుకు అని అడగకుండా, స్వలాభం చూడకుండా, నిస్వార్థంగా ఏది అడిగితే అది చేశానని వివరించారు. గత ఎన్నికల్లో బై బై బాబు అంటూ ఊరూరా తిరిగానని తెలిపారు. దేశంలోనే మిస్ట్ సక్సెస్ ఫుల్ క్యాంపెయిన్ చేశానని పేర్కొన్నారు.

అన్నీ చేసి వారిని గెలిపిస్తే... జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారన్నారు షర్మిల. ఆ తర్వాత జగన్ మోహన్ రెడ్డి వేరే మనిషి అన్నారు. పూర్తిగా మారిపోయారని తెలిపారు. తనకు వ్యక్తిగతంగా అన్యాయం చేసినా కూడా పర్వాలేదు అనుకున్నానని తెలిపారు. తాను మంచి ముఖ్యమంత్రి అయితే చాలు .. వైయస్సార్ పేరు,ఆశయాలను నిలబెడితే చాలు అనుకున్నట్టు వివరించారు. వైయస్సార్ పేరు నిలబెడతాడు అనుకున్నట్టు పేర్కొన్నారు. ఈ 5 ఏళ్లలో ముఖ్యమంత్రితో సహా అందరూ



బీజేపీకి బానిసలుగా మారాడం ఆశ్చర్యం కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

బీజేపీకి ఒక్క ఎమ్మెల్యే,ఎంపీ లేరు కానీ... అయినా ఏపిలో బీజేపీ రాజ్యం ఏలుతుందని విమర్శించారు షర్మిల. జగన్, ఆయన పార్టీని,రాష్ట్రాన్ని బీజేపీ దగ్గర తాకట్టు పెట్టారని ఘాటుగా ఆరోపించారు. పోలవరం ప్రాజెక్ట్ వైయస్సార్ డ్రీమ్ ప్రాజెక్ట్ అని తెలిపారు. అంతకు ముందు ఏ ప్రభుత్వాలు చేయని సాహసం వైయస్సార్ చేశారని అన్నారు. వైఎస్సార్ 2004 లో ముఖ్యమంత్రిగా ఆయిన 6 నెలల్లో ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టారని వివరించారు. వైఎస్సార్ హయాంలో 4500 కోట్లు ఖర్చు పెట్టి కాలువలు తవ్వించారని... ఆయన మరణం తర్వాత టీడీపీ వైసిపి ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్ట్ ను నిరక్ష్యం చేశాయని ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ పోలవరం ప్రాజెక్టు జాతీయ హెూదా ఇచ్చిందని తెలిపారు షర్మిల. బాబు అధికారంలో వచ్చాక అంచనా వ్యయం 30 వేల కోట్లకు పెంచారే తప్పా ఉపయోగం లేదన్నారు. వైఎస్సార్ పనితీరు మీలో కల్పిస్తే మీరు వైఎస్సార్ వారసులు అవుతారని జగన్ను ఉద్దేశించి కామెంట్ చేశారు. జగన్ ప్రభుత్వంలో వ్యవసాయం దండగ అయిందన్నారు. వైఎస్సార్ హయాంలో వ్యవసాయం ఒక పండుగగా మార్చారని అభిప్రాయపడ్డారు. వైఎస్సార్ పథకాలు ఒక్కటి కూడా అమలు కావడం లేదని దుయ్యబట్టారు.

## జనసేన అధినేత చెంతకు అలీ..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 25:

ఒకప్పుడు సినిమా ఇండస్ట్రీలో పవన్ కళ్యాణ్ అలీ ఇద్దరు మంచి ఫ్రెండ్స్ గా ఉండేవారు. ఇక పవన్ కళ్యాణ్ తను నటించే ప్రతి సినిమాలో అలీ కోసం సపరేట్ గా ఒక క్యారెక్టర్ ని కూడా డిజైన్ చేయించేవాడు.ఆలీ లేకుండా తను సినిమా చేయలేను అని చాలా సందర్భాల్లో పవన్ కళ్యాణ్ చెప్పాడు.

ఇక వీళ్ళ ఫ్రెండ్షిప్ గురించి ఇండస్ట్రీ మొత్తం చాలా బాగా చెప్పుకునేవారు, అలాగే కొంతమంది వీళ్ల ఫ్రెండ్షిప్ ని చూసి కుళ్ళుకునే వారు. ఇక ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ జనసేన అనే రాజకీయ పార్టీని పెట్టి రాజకీయంగా ముందుకు కదులుతున్న సమయంలో అలీ పవన్ కళ్యాణ్ కి సపోర్ట్ చేయకుండా వైసిపి పార్టీలో చేరాడు. ఇక దాంతో అలీ అప్పుడు చాలా విమర్శలను కూడా ఎదుర్కొన్నాడు. అయినప్పటికీ పవన్ కళ్యాణ్ అలీ మీద ఏ రకంగాను స్పందించలేదు. అలీ వైసిపి పార్టీలో ఏదో గొప్ప పదవి ఇస్తారని ఆశపడి ఆ పార్టీ లో చేరాడు అంటూ అప్పట్లో నెటిజన్లు కామెంట్లు చేశారు.

కానీ అక్కడ ఆశించిన మేరకు అలీ కి అవకాశం దొరక్కపోయేసరికి ప్రస్తుతం మళ్ళీ పవన్ కళ్యాణ్ పార్టీలో చేరాలని చూస్తున్నట్టు గా కొంత మంది రాజకీయ వేత్తల నుంచి కూడా సమాచారం అయితే అందుతుంది. ఇక ఇది తెలిసిన



పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రం అలీ ని పార్టీలోకి రానిచ్చే ప్రసక్తే లేదు అంటూ కామెంట్లు చేస్తున్నట్టు గా తెలుస్తుంది.

ఇక ఎప్పుడైతే అలీ పవన్ కళ్యాణ్ కి వ్యతిరేకంగా వైసిపి పార్టీలో చేరాడో అప్పటి నుంచి ఆయనకు సినిమా అవకాశాలు కూడా చాలా వరకు తగ్గాయి. ఆయన్ని పెద్దగా సినిమాల్లోకి కూడా తీసుకోవడం లేదు. ఇక దాంతో అటు రాజకీయంగా, ఇటు సినీ కెరియర్ పరంగా భారీగా నష్టపోతున్న అలీ మొత్తానికైతే పవన్ కళ్యాణ్ దగ్గరికి రావాలని చూస్తున్నాడు అంటూ నెటిజన్ల నుంచి సమాచారం అయితే అందుతుంది. మరి ఈ విషయం మీద పవన్ కళ్యాణ్ ఎలా స్పందిస్తాడో వేచి చూద్దాం.



## ఏపీ రాజకీయాలపై షర్మిలకు అవగాహన లేదు - సజ్జల

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి జనవరి 25: ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపై మండిపడ్డారు వైసీపీ ప్రధాన కార్యదర్శి, ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి. షర్మిల మాట్లాడిన ప్రతీదానికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు.ఆమె వ్యాఖ్యలకు పొంతన వుండటం లేదని, జగన్ అంతు చూడాలని కాంగ్రెస్ ఎన్నో చేసిందని సజ్జల ఎద్దేవా చేశారు. షర్మిల ఏపీలో ఉండి మాట్లాడుతున్నారా , తెలంగాణలో వుండి మాట్లాడుతున్నారా అని రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. వైఎస్ మరణం తర్వాత రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎందుకు నోరు విప్పలేదని ఆయన నిలదీశారు.

## ఏపీలో నేడు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 25:

నేడు ప్రభుత్వ టీచర్ ఉద్యోగాల భర్తీ, విధి విధానాలును ప్రకటించనున్నారు. నేడు మొత్తం ఎన్ని ప్రభుత్వ టీచర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారో..ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.అన్ని జిల్లాల్లోను వివిధ మేనేజ్‌మెంట్లలో ఉన్న ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను అందించాలని మూడునెలల క్రితమే డీఈఓలు, ఆర్జేడీలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీచేసి, వివరాలు సేకరించింది. డైరెక్ట్ నియామకాలకు అనుగుణంగా పోస్టుల రోస్టర్ రిజిస్టర్లతో సహా సమగ్ర సమాచారాన్ని డీఎస్సీ నోటిఫికేషన్ సూచించిన ప్రొఫార్మాలో తీసుకున్నారు. అన్ని అంశాలను క్రోడీకరించి, ఖాళీల ఆధారంగా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వనుంది. ఇక ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనుండటంపై ఏపీ నిరుద్యోగ జేఏసీ అధ్యక్షుడు సమయం హేమంత్‌కుమార్ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. నిరుద్యోగుల ఎదురుచూపులకు రేపు మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటనతో ఎంతో ఊరట రానున్నది.

# చాబోలు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం.. ఎమ్మెల్యే, ఎంపీ




ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జనవరి 25: నంద్యాల మండలం చాబోలు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకుకృషి చేస్తామని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలు పేర్కొన్నారు. గురువారం చాబోలు గ్రామంలో 30లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజ నిర్మాణ పనులను ఎమ్మెల్యే, ఎంపీలు సంయుక్తంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని చాబోలు గ్రామాన్ని ఎంపీ దత్తత తీసుకొని అభివృద్ధి చేపట్టారని అన్నారు. ఎంపీ నిధులతో రోడ్లు వేయించడం జరిగిందని, నేడు 30లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. 45 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందని, టెండర్లు ప్రక్రియ పూర్తి కాబడిందని, త్వరలో అభివృద్ధి పనులు చేపట్టనున్నామన్నారు. అలాగే గడపగడపకు మన ప్రభుత్వం నిధుల నుండి 20లక్షలు మంజూరు కాబడ్డాయని, ఆ నిధులతో అభివృద్ధి పనులు చేపటతామన్నారు. దాదాపు ఈ గ్రామంలో ఎంపీ నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నుండి విడుదలైన నిధులతో 2కోట్ల రూపాయల మేర అభివృద్ధి చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కేవలం సంక్షేమం పథకాలు అందించడం మాత్రమే కాదని, అభివృద్ధిని చేసి చూపెడుతున్నామన్నారు. అధికారం చేపట్టిన వెంటనే కోవిడ్ రావడం వల్ల రెండు సంవత్సరాలు అభివృద్ధి కార్యక్రమాలు కొంత మేర ఆలస్యంగా ప్రారంభమయ్యాయని, భవిషత్తులో చాబోలు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేపడతామన్నారు. అభివృద్ధి, సంక్షేమం అందించిన వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుపెట్టుకోవాలని, రానున్న ఎన్నికల్లో తమను ఆశీర్వదించాలని వారు ప్రజలను కోరారు. చాబోలు గ్రామ ప్రజల తరఫున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి కి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణశ్రీ, ఎంపీటీసీ చిన్నయ్య,సర్పంచ్ కడియం మౌనిక తిమోతి,నగనందరెడ్డి,రాజగోపాల్ రెడ్డి,మదర్ సా, పాలమాబు, తిమోతి, బాల ఉషేని,వేణుగోపాల్ రెడ్డి,మధుగోపాల్ రెడ్డి,విశాల్ రెడ్డి, మహేష్,మరియు గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు

# శిల్ప వెంచర్ లో ప్రమీల ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించి రీపోస్టుమార్టం నిర్వహించాలి.

**- సిపిఐ.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25:
నంద్యాల మండలం పాండురంగాపురం వద్ద శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి వేసిన శిల్ప వెంచర్ లో గత మూడు రోజుల కిందట ఎస్సీ అమ్మాయి ప్రమీల ఆత్మహత్య చేసుకోవడం వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని వెంటనే అధికారులు సమగ్ర విచారణ జరిపించి రీ పోస్టుమార్టం నిర్వహించాలని. శిల్పా చక్రపాణి రెడ్డి అనుచరులు బండి ఆత్మకూరు మండలం లింగాపురం గ్రామానికి చెందిన ముస్లిం మహిళపై అత్యాచారం చేసిన దోచులను కఠినంగా శిక్షించాలి.
నంద్యాల మండలం పాండురంగాపురం వద్ద 100 ఎకరాలలో వేసిన శిల్పా వెంచర్లలో గత రెండు రోజుల కిందట దార.ప్రమీల అనే ఎస్సీ 14 సంవత్సరాల అమ్మాయిని దారుణంగా అత్యాచారం చేసి హత్య చేయడం జరిగిందని ఈ విషయాన్ని మాఫీ చేయడానికి ఆత్మహత్య చేసుకుందని వారి తల్లిదండ్రులు లేకున్నా హడావిడిగా పంచనామా చేయకుండా దహన సంస్కారాలు చేయడము అనేక అనుమానాలు తావిస్తుందని ఈ విషయంపై జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించి రిపోస్టుమార్టం జరిపించాలనిఅన్నారు.
నంద్యాల జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసు అధికారుల నిర్లక్ష్యం వ్యవహరిస్తుండడం వల్ల పోలీస్ కానిస్టేబుల్ సురేంద్రను హత్య చేసిన పట్టించుకోకుండా ఉండడంవల్ల పట్టణంలో పాటు జిల్లా లో అనేక ప్రాంతాలలో. అధికార పార్టీ నాయకులు పెంచి పోషిస్తున్నా రౌడీ గ్యాంగులు. మహిళలపై హత్యాచారాలు చేస్తూ. దౌర్జన్యాలు నిర్వహిస్తూ హత్యలు. దొంగతనాలు. అధిక వడ్డీ వ్యాపారుల దౌర్జన్యాల వల్ల రైలు కిందపడి ఆత్మహత్యలు చేసుకుంటున్నా చోద్యం చూడడం తప్ప చేసింది ఏమి లేదని విమర్శించారు.
వెంటనే జిల్లా కలెక్టర్ జిల్లా పోలీస్ ఎస్పీ శ్రీశైలం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో పాండురంగాపురం వేసిన శిల్ప వెంచర్ల జరిగిన 14 సంవత్సరాల ప్రమీల అనే అమ్మాయి ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపించి. లింగాపురం గ్రామానికి చెందిన ముస్లిం మహిళపై హత్యాచార ఘటన కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేసేందుకు సంసిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.




# ఆశ వర్కర్స్ కు కనీస వేతనం ఇవ్వాలి,పని భారాన్ని తగ్గించాలి.

**- ప్రభుత్వ సెలవులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25:
ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ ) నంద్యాల జిల్లా కమిటీ సమావేశం నరసింహయ్య భవనంలో అధ్యక్షురాలు నాగమణి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. యేసు రత్నం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి రమణకుమారి మాట్లాడుతూ ఆశ వర్కర్స్ లో కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పని భారాన్ని తగ్గించాలని ప్రభుత్వ సెలవులు గ్రూప్ ఇన్సూరెన్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వము అతి తక్కువ వేతనాలు ఇస్తూ ఆశా కార్యకర్తలపై పనిభారం మోపుతుందన్నారు. ఆశ కార్యకర్తలకు సంబంధం లేని పనులు ఆశలతో చేయిస్తూ మానసిక వేదనకు గురి చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గత 18 సంవత్సరాలుగాపేద ప్రజలకు గర్భవతులకు బాలింతలకు చిన్న పిల్లలకు సేవలు చేస్తూఉన్నారు. ప్రభుత్వం వీరి సేవలను గుర్తించి కార్మికులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలనివారు ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా ఏ ఒక్క ఆశ కార్యకర్తను తొలగించరాదని వారన్నారు. ఆశా కార్యకర్తల పైన రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు లేకుండా చూడాలని వారన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని వారు కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేసి ఇల్లు లేని ఆశా కార్యకర్తలకు ఇళ్ల స్థలం ఇచ్చి పక్కా గృహం నిర్మించి ఇవ్వాలని అన్నారు. మరణించిన ఆశ కార్యకర్తల కుటుంబాల్లో గుర్తించి వారి కుటుంబంలోనే ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ సెలవులు మెడికల్ లీవులు వేతనంతో కూడిన మేటర్నిటీ లివ్ లు ఇవ్వాలన్నారు. ఆశా కార్యకర్తలను రోజు విలేజ్ క్లినిక్ మరియు సచివాలయాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉండాలని ఒత్తిడి చేస్తున్నారు అలాగే రిజిస్టర్లో సంతకాలు చేయాలని అధికారులు వేధిస్తున్నారు రికార్డ్స్ సొంత డబ్బులతో కొనాలని సంబంధంలేని ఆన్లైన్లో పనులు ఆశలతో చేయిస్తున్నారు సెలవులు లేకపోవడంతో అనారోగ్యాల పాలవుతున్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబంలోనే ఉద్యోగం ఇవ్వాలని వారు కోరారు ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 8వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లాలోని ఆశా కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో మాధవి చెన్నమ్మ సువర్ణమ్మ భాగ్యమ్మ లక్ష్మీదేవి వెంకటలక్ష్మమ్మ భారతి కృపావతి జ్యోతి శివలక్ష్మి నాగేంద్రమ్మ దుర్గ హుస్సేన్ అమ్మ లలిత శిరోమణి నాగమణి షమీం తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ జెండాను గౌరవించాలి

కనిగిరి జనవరి 25
సమగ్ర శిక్ష అభియాన్,కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా,జాతీయ గౌరవ చిహ్నాల పరిరక్షణ చట్టం 1971 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ కఫార్ మాట్లాడుతూ జాతీయ జెండాను గౌరవించాలని అన్నారు.జాతీయ గౌరవ చిహ్నాల పరిరక్షణ చట్టం 1971 లోని నిబంధనల ప్రకారం జాతీయ జెండాను అవమానపరిస్తే మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షలేదా జరిమానా విధిస్తారని అన్నారు.ప్లాస్టిక్‌తో తయారు చేసిన భారత జాతీయ జెండాను ఉపయోగించకుండా ఉండాలని ప్రతి ఒక్కరూ కాగితపు జాతీయ జెండాలను ఉపయోగిస్తూ ఫ్లాగ్ కోడ్‌ను ఖచ్చితంగా పాటించాలని కోరారు. ఈ సందర్భంగా పాల్గొన్న అధికారులు, వక్తలు మాట్లాడుతూ భారత జాతీయ జెండాను పారవేసే నియమాలను అనుసరించడం ద్వారా భారతదేశ జాతీయ జెండా గౌరవించాలని ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా,2022లో పేర్కొన్న నిబంధనల ప్రకారం దెబ్బతిన్న జాతీయ పతకాన్ని రెండు పద్ధతుల ద్వారా గౌరవంగా పారేయాలని దహనం చేయడం లేదా పాతి పెట్టడం ద్వారా గౌరవంగా పారేయాలని తెలిపారు.రెండు పద్ధతుల్లో జాతీయ జెండాను పారవేసే సమయంలో కూడా కఠిన నిబంధనలు పాటించాల్సి ఉంటుందని జెండాను పాతిపెట్టడానికి ముందు జాతీయ జెండాను ఓ చెక్క పెట్టలో సేకరించాలి. జెండాను మడతపెట్టి పెట్టెలో పెట్టి భూమిలో పాతిపెట్టాలి. జెండాను పాతిపెట్టిన తర్వాత ఒక క్షణం పాటు మౌనం పాటించాలని రెండో పద్ధతిలో దహనం చేసే సమయంలో కూడా కఠిన నిబంధనలు పాటించాలని జెండాను అగ్నిలో కాల్చివేసే సమయంలో ఆ చోటును శుభ్రం చేయాలి. అగ్నిని ముందుగా ఏర్పాటు చేసి మంటల మధ్య జెండాను జాగ్రత్తగా మంటల మధ్య ఉంచి కాల్చాలి.జెండాను మడతపెట్టకుండా ముందుగా అగ్నిని నిర్మించకుండా కాల్చడం,జెండాకు ముందుగా నిప్పు పెట్టడం నేరాలుగా భావించాల్సి ఉంటుందని జాతీయ జెండా మన దేశాని గర్వకారణమని దానిని పారేసేటప్పుడు కూడా ఆ గౌరవాన్ని కాపాడుకోవాల్సి ఉంటుందని అవగాహన కలిగించారు.కనిగిరి మండల అభివృద్ధి అధికారి జె బి మల్లికార్జునరావు, పీసీ పల్లి మండల విద్యాధికారి,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్,పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ రమేష్ బాబు,వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యరావు, కౌన్సిలర్ ఎర్రబెల్లి దేవరాజ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# పేదల పెన్నిధి సిపిఐ. నిధి సేకరణలో భాగంగా ఇంటింటికి కరపత్రాల ద్వారా ప్రచారం.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25:
సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నంద్యాలలో మూడవరోజు ఆంజనేయ స్వామి టెంపుల్.పెద్ద బండ.బంగారు అంగళ్ళ ఏరియాలలో గడపగడపకు సిపిఐ కరపత్రాలు పంపిణీ చేసి విరాళాలు సేకరించడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు.సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్.ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగ రాముడు ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి విష్ణు ఏఐవైఎఫ్ నాయకులు సురేష్ లు తెలిపారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణ ప్రజలు నిరంతరం ప్రజాకార్మికకర్షకరైతుసమస్యలపై పోరాటాలు నిర్వహించే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి మీ సహాయ సహకారాలు అందించి ప్రజా ఉద్యమాలకు తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# బీసీలకు రక్షణ చట్టం తీసుకోస్తాం.

**-నంద్యాల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25:
నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్.జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్ ఆధ్వర్యంలో జైయహో బీసీ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది.ఈ సభలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ మాట్లాడుతూ వైసీపీ అధికారం లోకి వచ్చినప్పటి నుండి బీసీలకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందని వారికి రక్షణ కల్పించే దిశగా భరోసా ఇచ్చేందుకు ప్రతి మండల కేంద్రంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. 34శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి వైసీపీ బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.16వేల ఎకరాల బీసీల అసైన్డ్ భూములను కూడా వెనక్కి తీసుకుందని ఆరోపించారు.
బీసీసోదరుల తరపున పోరాడుతున్న టీడీపీకి బీసీ నేతలపై కేసులు పెట్టి వేధించారన్నారు.
బీసీ సోదరులందరు ఏకమై రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసర ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు నరసింహరావు.ఏవి.ఆర్ ప్రసాద్.జిల్లెల శ్రీరాములు.బీసీ నాయకులు గోవింద్ నాయుడు. బోయ రామకృష్ణ.విజయ గౌరీ యాదవ్. కౌన్సిలర్ జైనాబ్ బీ.మాజీ కౌన్సిలర్లు మిద్దె హుస్సేనీ.అజ్మీర్ జనసేన నాయకులు విశ్వ. టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్.పట్టణ అధ్యక్షులు మనియర్ ఖలీల్.ఉప్పరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన నిర్వహించిన శ్రీశైలం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు.



ఆంధ్ర ప్రగతి శ్రీశైలం జనవరి 25:
నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు శ్రీశైలం పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఆటో డ్రైవర్లకు మరియు క్యాబ్ డ్రైవర్లకు మరి కొంతమంది ద్విచక్ర వాహనదారులకు,స్థానికులకు శ్రీశైలం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు రోడ్డు ప్రమాదాలు వాటి నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.దేవస్థానం పరిధిలో వాహనాల రాకపోకలు మరియు కాలినడకన వచ్చే భక్తులు ఎక్కువగా ఉంటారు కావున మితిమీరిన వేగంతో వాహనాలను నడపరాదని, ఓవర్ లోడ్, ఓవర్ స్పీడ్ ,ప్రమాదకరమైన డ్రైవింగ్ మొదలగు వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. మరియు వాహనం నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ వారి వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ మరియు ఇన్సూరెన్స్ ధ్రువపత్రాలు కలిగి ఉండాలని ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వాటి వలన ఉపయోగం ఉంటుందని తెలియజేశారు.పై నిబంధనలు పాటించకుండా ప్రమాదానికి గురి కావడం వలన మీకు మీ కుటుంబానికి నష్టం కలగడం మాత్రమే కాకుండా ఎదుటివారి కుటుంబానికి కూడా నష్టం కలిగించిన వారు అవుతారని కావున జాగ్రత్తగా రోడ్డు నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరాలని తెలియజేశారు

# ఏపీ రాజకీయాలపై షర్మిలకు అవగాహన లేదు- సజ్జల

ఏపీ రాజకీయాలపై షర్మిలకు అవగాహన లేదరని.. వైఎస్సార్ బిడ్డ, జగన్ సోదరనే కారణంతోనే ఏపీ బాధ్యతలు అప్పగించారని సజ్జల అన్నారు. గందరగోళం వుండొద్దనే షర్మిల అసంబద్ధ, డొల్ల వ్యాఖ్యలపై స్పందిస్తున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కి షర్మిల ఎందుకు ప్రచారం చేయలేదని సజ్జల ప్రశ్నించారు. షర్మిల ఒక్కరే కాదు జగన్ కూడా ఆరోజు కష్టపడ్డారని.. ఆయనను 16 నెలలు జైల్లో పెట్టారని గుర్తుచేశారు. అప్పట్లో విచారణ చేసిన సీబీఐ జేడీ కూడా వీటిని అక్రమ కేసులు అన్నారని రామకృష్ణారెడ్డి తెలిపారు. వైసీపీలో కార్యకర్తలు, విజయమ్మ, జగన్‌తో పాటు షర్మిల పాత్ర కూడా వుందన్నారు. ఓదార్పు యాత్ర చేసినందుకు కాంగ్రెస్ ఏ స్థాయిలో వేధించిందో అందరికీ తెలుసునని ఆయన దుయ్యబట్టారు. షర్మిలకు చంద్రబాబు స్క్రిప్ట్ రాయించారేమోనంటూ సజ్జల ఎద్దేవా చేశారు. స్క్రిప్ట్‌లో ఏం వుందో తెలియకుండా బట్టీపట్టి మాట్లాడుతున్నారని, హోదాపై పోరాటం ఎలా వుండాలి, దానికో నిర్వచనం వుందా అని రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. చంద్రబాబు కూడా ఇంత అడ్డగోలుగా అబద్ధాలు చెప్పరని, పదవులు ఇవ్వకపోవడమే అన్యాయమా అంటూ ఆయన నిలదీశారు. హోదాపై వైసీపీ ప్రయత్న లోపం లేదని, షర్మిల అన్యాయం జరిగిందంటున్నారు, ఆమెకు ఏం అన్యాయం జరిగిందో చెప్పాలని సజ్జల ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను తిట్టిన షర్మిల ఇప్పుడు అదే పార్టీలో చేరారని చురకలంటించారు. ఆరోగ్యశ్రీ, ఫీ రీయింబర్స్‌మెంట్ అమలు కావడం లేదని అనడం విచిత్రంగా వుందన్నారు. వైఎస్సార్‌టీపీలో షర్మిలతో పాటు చాలా మంది తిరిగారని, అనర్హత వేటు అనేది పూర్తిగా స్పీకర్ నిర్ణయమన్నారు.

# ఓటు హక్కు వినియోగంపై చైతన్య అవగాహనా ర్యాలీ.

-ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ.

-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 25:
14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం బొమ్మల సత్రం బ్రిడ్జ్ టీ జంక్షన్ ప్రాంతంలో జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ కె రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్యలు అందరిచేత భారత దేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు చేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేయించారు.
అనంతరం ఓటు హక్కు వినియోగంపై చైతన్య అవగాహనా ర్యాలీని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద



జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ జెండా ఊపి ప్రారంభించారు. అలాగే రామలింగారెడ్డి డిగ్రీ కాలేజ్ దగ్గర నుండి జిల్లా ఎస్పీ కే రఘువీర్ రెడ్డి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నుండి జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డిలు ఓటర్ల చైతన్య అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో కళాశాల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న




వారందరి చేత ఓటరుగా నమోదు అవుతామని ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి వెంకట రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, డీఈఓ సుధాకర్ రెడ్డి, నంద్యాల నియోజకవర్గ ఈఆర్వో అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది.

-ఓటు హక్కు సద్వినియోగం చేసుకొని సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోండి.

-18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోండి. -జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ గారి దిశా నిర్దేశం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 25:
ఓటు హక్కును చక్కగా సద్వినియోగం చేసుకొని సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్యలు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని సమర్థవంతమైన నాయకుడిని ఎంపిక చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఈసారి ఎన్నికల్లో 84 శాతం ఓట్లు పోలయ్యే లక్ష్యాన్ని కలెక్టర్ నిర్దేశించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఓటింగ్ ప్రక్రియకు జిల్లా యంత్రాంగం అన్ని పటిష్ట చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ వివరించారు.
ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. గత ఆరు నెలల నుండి స్పష్టమైన పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషి చేశామన్నారు. ఈ జాబితాలో చెంచుగూడెంలలోని ఓటర్లు, వికలాంగత్వ ఓటర్లు, సీనియర్ సిటిజన్ ఓటర్లను చేర్చామన్నారు. ఏ కార్యక్రమం విజయవంతం కావాలన్నా యువతే ప్రధాన పాత్ర పోషిస్తుందని.... ఈ మేరకు యువ




ఓటర్లు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని మంచి నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. ఐదేళ్ల మన భవిష్యత్తును నిర్ణయించుకునే అధికారం, మన సంక్షేమాన్ని గురించి ఎంచుకునే హక్కు, ముఖ్యంగా ఒక మంచి ప్రజాప్రతినిధిని ఎన్నుకునే బాధ్యత ఇవన్నీ ఓటు హక్కు ద్వారానే సాధ్యమవుతాయన్నారు. 18 సంవత్సరాలు దాటిన యువతీ యువకులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా దరఖాస్తు చేసుకొని నమోదు కావాలన్నారు. ఓటు హక్కు, ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఓటు అనేది భవిష్యత్తును నిర్ణయిస్తుందని ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని మంచి నాయకుడిని ఎంపిక చేసుకోవాలన్నారు. 2019 ఎన్నికల్లో జిల్లాలో 82% ఓటింగ్ జరిగితే నంద్యాల పట్టణంలో కేవలం 69 శాతం మాత్రమే ఓటింగ్ జరిగిందన్నారు. పట్టణ ప్రాంతంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు




ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని.... తల్లిదండ్రులను, బంధుమిత్రులను ప్రోత్సహించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ప్రయత్నించాలన్నారు. పోలింగ్ రోజు సెలవు దినంగా భావించకుండా ధైర్యంగా, నిష్పక్షపాతంగా ఓటు వేసేందుకు ఉత్సాహం చూపాలన్నారు.
అనంతరం ఓటు హక్కును వినియోగించుకుంటున్న 101 సంవత్సరాల సీనియర్ సిటిజన్ సుబ్బన్నను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఓటరుగా కొత్తగా నమోదైన యువ ఓటర్లకు, వికలాంగత్వ ఓటర్ కు ఎపిక్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ఓ అనురాధ, నియోజకవర్గాల స్పెషల్ అధికారులు, కమిటీల నోడల్ అధికారులు, డిఈఓ సుధాకర్ రెడ్డి, కళాశాల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక అక్కాచెల్లెమ్మలకు 4వ విడత ఆసరా చెక్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25:
నంద్యాల పట్టణ మరియు మండల పరిదిలోని స్వయం సహాయక బృందాలకు చెందిన అక్కాచెల్లెమ్మలకు 4వ విడత గా 112కోట్ల రూపాయలను ఆసరా పథకం ద్వారా రుణమాఫీ చేశారు. ఈ మేరకు నంద్యాల టౌన్ హాల్లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆసరా చెక్ ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, ఎంపీపీ శెట్టి ప్రభాకర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అక్కాచెల్లెమ్మలకు నాడు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీని తూచాతప్పకుండా ప్రతి ఏడాది విడతలుగా రుణమాఫీ చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్వయం సహాయక బృందాల అక్కాచెల్లెమ్మలు ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.
సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి నాడు చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర సందర్భంగా పేదింటి అక్కాచెల్లెమ్మల ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకొని వారి కష్టాలను తీర్చేందుకు రుణమాఫీ చేస్తానని మాటిచ్చారన్నారు. ఇచ్చిన మాటను తూచా తప్పకుండా ఇచ్చిన షెడ్యూల్డ్ ప్రకారం ప్రతి ఏడాది విడతలుగా రుణమాఫీ చేస్తున్నారని తెలిపారు. అలాగే పేద ప్రజలను స్థితిమంతులుగా చూడాలన్న సంకల్పంతో మహిళలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ అన్ని పథకాలలో లబ్ధిని మహిళల ఖాతాల్లోకి నేరుగా ఎటువంటి మధ్యవర్తి లేకుండా డీబీటీ ద్వారా అందజేశారన్నారు. నంద్యాల నియోజవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఇళ్లులేని ప్రతి పేదింటి అక్కాచెల్లెమ్మలకు ఇళ్ల స్థలాలను అందించాలన్న ఉద్దేశ్యంతో ఉంటే తెలుగుదేశం నాయకులు కోర్టులకు వెళ్లి అడ్డుకున్నారని తెలిపారు. అడ్డంకులు ఎదుర్కొని నేటికి 5500 ఇళ్లపట్టాలను పంపిణీచేశామన్నారు. అభివృద్ధిని అడ్డుకుంటున్న దుర్మార్గపు ఆలోచనలు కలిగిన టీడీపీ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. మెడికల్ కళాశాల ఏర్పాటుకు సిద్ధం అయితే కోర్టులో కేసులు వేస్తారని, అయితే కోర్టులో కేసు వీగిపోయిందని, నేడు బ్రహ్మాండంగా కళాశాల నిర్మించి అందులో మెడికల్ కళాశాల ప్రథమసంవత్సరం విద్యార్థులు చదువులు చదువుతున్నారన్నారు. నంద్యాల నియోజవకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. దూరదృష్టి కలిగిన ముఖ్యమంత్రి పేదింటి పిల్లలు కూడా ఆంగ్లమాధ్యమంలో విద్యనభ్యసించాలని ఆగ్లమాధ్యమాన్ని ప్రవేశపెడితే అదికూడా ఓర్వలేని టీడీపీ నాయకులు అనేక మాటలను మాట్లాడారన్నారు. నాడునేడు క్రింద బడుల రూపురేఖలను మార్చి అన్ని వసతులను కల్పించి కార్పోరేట్కు ధీటుగా అంతకంటే మెరుగ్గా విద్యసదుపాయాలను కల్పించామన్నారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేపట్టడానికి కృషిచేస్తామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమం, మంచి చేసిన వైఎస్సార్సీపీకి పట్టం కట్టాలని కోరారు.
ఈకార్యక్రమంలో రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా. శశికళరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, ఎంపీడీఓ సుగుణశ్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, వైఎస్సార్సీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు

# సజ్జల నోరు అదుపులో పెట్టుకోపోతే తగిన మూల్యం చెల్లించుకుంటావ్.

-రాష్ట్రంలో ఏం అభివృద్ధి చేశారో మీకు చిత్తశుద్ధి ఉంటే శ్వేతపత్రం విడుదల చేయండి.
-షర్మిలమ్మ గురించి కాంగ్రెస్ పార్టీ గురించి కానీ మాట్లాడే అర్హత సజ్జలకు లేదు.
-రాజశేఖర్ రెడ్డి ఆశయాలను నెరవేర్చేది ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ.
రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే రాజశేఖర్ రెడ్డి యొక్క ఆశయం.
-ఆ ఆశయం కోసమే షర్మిలమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరి పీసీసీ పగ్గాలు చేపట్టింది.
-జగన్మోహన్ రెడ్డికి షర్మిలమ్మని చూస్తే భయం పుట్టుకుంది.
-ఈనెల 29న ఏపీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి ఉమ్మడి జిల్లాల పర్యటనను విజయవంతం చేయండి.
-కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు మరియు ఏఐసిసి మెంబర్ లక్ష్మీ నరసింహ యాదవ్.

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జనవరి 25:
ఆళ్లగడ్డలో కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డీసీసీ అధ్యక్షులు జయ లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రథసారథి పిసిసి అధ్యక్షురాలు షర్మిల గురించి ఈరోజు సజ్జల మాట్లాడిన మాటలు చూస్తే ఆయనకు ఆయన పార్టీకి ఎంత అమాయకత్వంలో ఉన్నారో మనకు అర్థం అయిపోతుంది



షర్మిలమ్మ అడిగిన మాటలకు సమాధానం చెప్పలేక మేము సమాధానం చెప్పము అని అనటం హాస్యాస్పదంగా ఉంది షర్మిలమ్మ అడిగిన ప్రశ్నలకు సజ్జల దగ్గర జగన్ పార్టీ దగ్గర సమాధానం లేక ప్రజలు కూడా ప్రశ్నిస్తారు అనే భయం వీరిలో కలిగి ఈరోజు షర్మిలమ్మ మీద ముక్కుమ్మడికి దాడికి జగన్ తొత్తులందరూ మాట్లాడడం సిగ్గుచేటుగా ఉంది రాజధాని ఎందుకు నిర్మించలేకపోయారో సమాధానం చెప్పవలసిన అవసరం మీకు లేదా సజ్జల మూడు రాజధానులు అని చెప్పి మూడుముక్కలాటలాడుతున్న మీ గురించి ప్రజలకు తెలియదనుకుంటున్నారా రాయలసీమలో కర్నూల్ లో న్యాయ రాజధాని ఏర్పాటు చేస్తానని రాయలసీమ ప్రజలను మోసం చేసింది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు.
రాజశేఖర్ రెడ్డి గారు బతికినంత కాలం బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేశారు ఈరోజు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీజేపీకి కట్టు బానిస అయ్యారు అని అన్నారు.
ప్రతిపక్షంలో ఉన్న సందర్భంగా 2019 ఎలక్షన్ల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ప్రత్యేక హోదా రాయలసీమకు ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ తెస్తామని చెప్పిన మీరు ప్రధాని నరేంద్ర మోడీ దగ్గర మీ మెడలు వంచి కాళ్లకు నమస్కారం చేస్తున్నారు. తప్పితే ప్రత్యేక హోదా ఊసే ఏత్తని మీకు ఈరోజు షర్మిలమ్మ గురించి మాట్లాడే అర్హత మీకు మీ పార్టీకి ఎక్కడిది అని చెప్పి మేము ప్రశ్నిస్తున్నాం. ఇంకొకసారి నోరెత్తి షర్మిలమ్మ గురించి మాట్లాడితే ఇక్కడ ఎవరు భయపడేవారు లేరు అని తెలుసుకోవాలిజాబు క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసింది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాదా అని లక్ష్మీ నరసింహ యాదవ్ ప్రశ్నించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి హుస్సేన్ బాషా, ఆళ్లగడ్డ నియోజకవర్గం కో ఆర్డినేషన్ సభ్యులు చాకలి పుల్లయ్య, గంధం మల్లేశ్వర రెడ్డి , ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు నరసింహులు , ఆళ్లగడ్డ పట్టణ అధ్యక్షులు చాంద్ బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ , జిల్లా కార్యదర్శి సంజీవ కుమార్ , జిల్లా నాయకులు డాక్టర్ వెస్లీ, దోర్నిపడు మండల అధ్యక్షులు నాగయ్య , మహంథ్ హుస్సేన్ , మరియు మిగతా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉమానందరాజు కి నివాళులర్పించిన జై భీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) నాయకులు

సత్తెనపల్లి
సత్తెనపల్లి పట్టణం రాజులకాలనీకి చెందిన చల్లగాని ఉమానందరాజు (30) అనారోగ్యంతో మృతి చెందటంతో గురువారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ)పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్. ఆయన వెంట పార్టీ నాయకులు జొన్నలగడ్డ రాజేష్, వర్ల వెంకటేశ్వర్లు, చెన్నంశెట్టి రామకృష్ణ, బొక్క భాస్కర్ రావు, షేక్. సైదా, దాసరి వెంకటేశ్వర్లు తదితరులున్నారు..

# క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మున్సిపల్ చైర్మన్

కనిగిరి జనవరి 25
కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు జరుగుతున్న నియోజవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను సందర్శించిన కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మరియు కౌన్సిలర్ దాసరి మురళి. మున్సిపల్ మేనేజర్ ప్రసాద్ క్రీడాకారులు

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం...

ముప్పాళ్ల
మండల కేంద్రంలో మండల అధికారుల ఆధ్వర్యంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భవానీ శంకర్ పాల్గొన్ని ముందుగా అధికారులతో,ఓటర్లతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ భవానీ శంకర్ మాట్లాడుతూ ఓటు హక్కు ఎంతో అమూల్యమైనదనీ ఓటు హక్కు సక్రమ వినియోగం ద్వారా ప్రజాస్వామ్య విలువలను పెంచవచ్చన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. అనంతరం స్తానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నుండి ముప్పాళ్ల గ్రామం వరకు ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పుట్టారెడ్డి,ఎంఇవో-2 సీతారామిరెడ్డి,ఏవో అరుణ, డిటి లక్ష్మీ ప్రసాద్,పాఠశాల హెచ్ఎమ్ నాగేంద్రమ్మ,ఎన్ సి సి ఆఫీసర్ కోంజేటి సాయిజగన్నాధరావు, ఎఎస్ఐ నవరాజ్. వీఆర్వోలు మరియు పాఠశాల విద్యార్థులు, బాపట్ల అగ్రికల్చర్ కాలేజీ విద్యార్థులు, స్థానిక ఓటర్లు పాల్గొన్నారు.

